కథావేదిక

# జీవితాన్ని మించిన జ్ఞాపకం

**- పుప్పునూతల నరసింహారెడ్డి**

సాయిశ్రీ వారి కథా చర్చల్లో పాల్గొని వారం రోజుల తర్వాత ఇంటికి చేరాను. భోజనం చేసి హాయిగా కునుకు తీద్దామని బెడ్‌మీద ఇలా వాలానో లేదో ఫోన్ రింగుమంది. విసుగ్గా బెడ్‌మీంచి దిగి ఫోన్ ఎత్తి హలో అన్న నేను ''హలో! కృష్ణ నేను శ్రీనును'' అనగానే మబ్బు విడిపోయింది.

ఎంతో ఆత్మీయ మిత్రుడైన శ్రీనివాసు ముదురు వయసులో పెళ్లి చేసుకున్నాడు. ''పాలు దొరుకుతూవుంటే బర్రెను కొనే మూర్ఖున్నికాను'' అనేవాడు మేము పెళ్లి ఊసెత్తగానే.

సాయిశ్రీ వారి కథా చర్చల్లో పాల్గొని వారం రోజుల తర్వాత ఇంటికి చేరాను.

భోజనం చేసి హాయిగా కునుకు తీద్దామని బెడ్‌మీద ఇలా వాలానో లేదో ఫోన్ రింగుమంది. విసుగ్గా బెడ్ మీంచి దిగి ఫోన్ ఎత్తి హలో అన్న నేను ''హలో! కృష్ణ నేను శ్రీనును'' అనగానే మబ్బు విడిపోయింది.

ఎంతో ఆత్మీయ మిత్రుడైన శ్రీనివాసు ముదురు వయసులో పెళ్లి చేసుకున్నాడు. ''పాలు దొరుకుతూ వుంటే బర్రెను కొనే మూర్ఖున్నికాను'' అనేవాడు మేము పెళ్లి ఊసెత్తగానే.

అట్లాంటి శ్రీనివాసు అనుకోకుండా పెళ్లిపీట ఎక్కితే నేను వెళ్ళలేకపోయాను.

కథాచర్చల్లో పాల్గొనాల్సి రావటంతో బాధపడుతూ గ్రీటింగు పంపి ఊరుకున్నాను.

ఏవిధంగా సంజాయిషి చెప్పాలా అని ఆలోచించే వ్యవధి లేకుండా పిడుగులా ఫోను ద్వారా పిలుపు.

నాకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ''కృష్ణ నేను నీ సంజాయిషి వినుకొని గంటలో ఇంటికి వచ్చేయ్. నీతో కలిసి క్లోజ్‌ఫ్రెండ్స్ నలుగురికి పార్టీ ఇస్తున్నాను.'' అంటూ సమాధానం వినకుండా ఫోన్ పెట్టేశాడు.

శ్రీనివాస్ మంచి జర్నలిస్టు. ఎన్నో కొత్తపదాలు వాడుతూ సాహిత్య విలువల గురించి చర్చించే శ్రీనివాసు సినిమా మాటల రచయితగా నా ఎదుగులకు ఎంతో స్ఫూర్తి. నాలోని బద్ధకాన్ని పారదోలి, హుషారును అరువు తెచ్చుకొని వెంటనే తయారయ్యి శ్రీనివాసు ఇంటికి చేరుకున్నాను.

నేను వెళ్ళేసరికి డ్యాక్టర్ పి.యస్.రెడ్డి, మోహన్‌రావు, గోపీనాథ్ అక్కడ రడీగా వున్నారు.

టేబిల్ మీద మందు, అందులోకి కావలసిన ముడి పదార్థాలు సిద్ధంగా వున్నాయి. నేను రాగానే శ్రీనివాస్ పీటర్‌స్కాట్ విస్కీ ఫుల్‌బాటిల్ వోపెన్ చేసి ఐదు గ్లాసుల్లో పోసి సోడా కలిపాడు.

గ్లాసు చేతిలోకి తీసుకొని అందరికీ చీర్సు చెప్పాడు శ్రీను. మేమంతా ''హాప్పీ మారీడ్ లైఫ్ టు శ్రీనూ'' అంటూ మా విస్కీ గ్లాసులు ఎత్తి శ్రీనుకు చీర్సు చెప్పాము. విస్కీ గొంతుల్లోకి పోతూంది. ఒక పెగ్గు పడందే శ్రీను మూడులోకి రాడని నాకు తెలుసు.

అందరు ఏదో మాట్లాడుతూవున్నా శ్రీనివాసు రెండో పెగ్గు చేతికి అందుకునేవరకు మౌనంగా వున్నాను.

అప్పుడు ''సారీ శ్రీనూ! పెద్ద బ్యానర్‌తోపని. మంచి హీరోయిన్ వోరియంటెడు సబ్జెక్టు. బలమైన డైలాగులు పడంది పిక్చర్‌లో కథ తేలిపోతుంది. చిత్రమంతా డైలాగుల మీద ఆధారపడివుంది. అందుకే పెళ్లికి రాలేకపోయాను. నన్ను క్షమించరా'' అన్నాను నవ్వుతూ. శ్రీను ముఖంలో చిన్న నవ్వు.

అప్పుడు మోహనరావు కలగజేసుకుంటూ ఈకాలంలో ఎవరన్నా ప్రేమకోసం త్యాగం చేసిన హీరోయిన్ పాత్రలు చేస్తే నవ్వు వస్తుంది. నిజజీవితంలో ఎంత మందిని చూడగలం? ఉమ్మడి కుటుంబాలను విడదీసిన స్త్రీలు, అందచందాలతో ఆకర్షించి పచ్చని సంసారాలు నడివీధిపాలు చేసిన స్త్రీలు. అసలు స్త్రీ అంటేనే అసూయకు మారుపేరు.

మగవాడి త్యాగమే గొప్పది. మీరు వ్యామోహం అని పేరు పెట్టినా మగవాని ప్రేమలోనే త్యాగం ఎక్కువ'' అంటూ ముగించాడు.

స్త్రీ ఔన్నత్యాన్ని చాటుతూ సీత, అనసూయ, సావిత్రి గురించి నేను పి.యస్.రెడ్డి మాట్లాడాము.

అందుకు పూర్తి వ్యతిరేకంగా శ్రీనివాస్, మోహన్‌రావు వాదించసాగారు.

మూడో పెగ్గు నడుస్తోంది.

అప్పటివరకు మౌనంగా వున్న గోపీనాథ్ తాను మాట్లాడబోతున్నట్లుగా ఓ పొడి దగ్గుతో సంకేతం ఇచ్చాడు.

వాదించి అలసిపోయిన మేము గోపీనాథ్ ఏం చెపుతాడో వినాలని దృష్టి అతనివైపు కేంద్రీకరించాము.

''ఫ్రెండ్స్. మీవాదన అప్పటి నుండీ వింటున్నాను. నా జీవితంలో జరిగిన ఓ సంఘటన మీముందుంచుతాను. ఆ తర్వాత స్త్రీ విషయంలో మీరొక నిర్ణయానికి రండి'' అంటూ గోపీనాథ్ ప్రారంభించాడు.

''మానాన్నగారు సివిల్ ఇంజనీరుగా నెల్లూరులో ఉద్యోగం చేస్తున్న రోజులవి.

అప్పటికి నాకు 16 సంవత్సరాలు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాను.

నా క్లాస్‌మేట్ శేఖర్ బ్యాచిలర్ క్వార్టర్సులో రూము తీసుకొని వుండేవాడు. నేను అతనితోనే ఆ రూములోనే వుండేవాన్ని. ఆ బ్యాచ్‌లర్ క్వార్టర్స్ అనే ఆ బిల్డింగ్‌కు ఓ చరిత్ర వుంది. అంతకు పూర్వం ఆ పాత బిల్డింగ్‌లో యింటి యజమాని 'వేశ్యాగృహం' నడిపేవాడు. పోలీసు మామూళ్ళతో కొన్ని సంవత్సరాలు నిరాటంకంగా నడిచింది. కొత్త యస్.ఐ. రాకతో అతనికి కష్టాలు మొదలైనాయి.

యస్.ఐ.కి కొన్ని ఆదర్శాలున్నాయి. ఆయన తండ్రి తాత స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నవాళ్ళు.

డ్యూటీలో చేరగానే అతని దృష్టి ఈ వేశ్యా గృహం మీద పడింది. యజమానిని పిలిచి నచ్చచెప్పాడు ఖాళీ చేయించమని.

''ఇది మామూలుగా ప్రతి కొత్త యస్.ఐ. రాగానే చెప్పే నీతులే. మామూలు పెంచమని పరోక్షంగా తెలియజేయటం'' అని ఇంటి యజమాని భావించి తన వ్యాపారం యదావిధిగా కొనసాగించాడు.

ఒకనాడు యస్.ఐ. రైడింగ్ జరిపాడు.

ఆడవాళ్ళందరినీ బసు డిపో చేర్చి సామానుతో సహా నెల్లూరు జిల్లా పొలిమేరలో లేకుండా పంపించివేశాడు.

ఇంటి యజమానిని వారం రోజులు పోలీసుస్టేషన్‌లో వుంచాడు. ఎవరి రికమెండేషన్ పనిచేయలేదు.

చివరకు ఆ ఇంటి యజమాని ఆ ఇంటిని పవిత్రంగా వుంచుతానని వాగ్దానం చేయటమే కాకుండా విద్యార్థులకు మాత్రమే వుండటానికి కిరాయికిస్తానని ఒప్పుకున్న తర్వాత వదిలిపెట్టాడు.

ఆవిధంగా బ్రోతల్ హౌజ్ కాస్త బాచిలర్ క్వార్టర్స్‌గా మారిపోయింది. ఇంత చరిత్రగల ఆ ఇంట్లో ఇప్పుడు అంతా విద్యార్థులే. ఆ ఇంట్లోకి ఆడపురుగు సహితం నిషేధం అన్నంత స్ట్రిక్టుగా ఇంటి యజమాని ప్రవర్తిస్తున్నాడు.

ఓరోజు రాత్రి సెకండ్‌షో సినిమా చూసి వచ్చాక పక్క మీద అటు ఇటు ఎంత దొర్లినా నాకు నిద్రపట్టలేదు.

యూరిన్‌కు వెళ్ళివద్దామని లేచి మెట్లపక్కగా చివరలో వున్న టాయ్‌లెట్స్‌వైపు బయలుదేరాను.

ఆదారిలోని చివరి రూముని స్టోర్ రూముగా వాడేవాడు ఇంటి యజమాని. ఒకప్పుడు లాడ్జిలోని విరిగిన మంచాలు, పనికిరాని పరుపులు అన్నీ ఆ స్టోర్ రూములో ఇప్పటికీ వున్నాయి.

ఆ రూము దాటి వస్తూవుండగా చిన్నగా మనుష్యుల అలికిడి వినవచ్చింది.

పాడుబడ్డ రూములో మనుష్యుల సవ్వడికి ఆశ్చర్యపోయాను.

రూము కిటికీ వద్దకు చేరి పరీక్షగా విన్నాను. ఓ గొంతు అమ్మాయిది. రెండో గొంతు ఇంటి యజమానిది. లోపల మసక మసకగా వెలుతురు. అతను ఆమెను 'ముంతాజ్' అంటూ ముద్దుగా పిలవటం స్పష్టంగా విన్నాను. ఇంతలో ఆ అమ్మాయిలేచి అతనికి ఏదో సైగచేసి బయటకు రావటం గమనించి పక్కకు తప్పుకున్నాను. నన్ను గమనించకుండా ఆ స్త్రీ బాత్‌రూమ్‌వున్నవైపు అడుగులు వేసింది. నేను ఓ రెండు మూడు అడుగులు వేసేసరికి ఆమె సర్రున వెనక్కి తిరిగింది.

మొదట భయపడ్డా నన్ను వెన్నెల వెలుగులో పరీక్షగా చూసి ''ఏంటబ్బాయ్'' అంది.

''నీవు కావాలి'' అన్నాను ధైర్యంగా.

ఆమె నన్ను మరోసారి పరీక్షగా చూసింది. ఆమె ముఖంపై చిరునవ్వు.


ముంతాజ్ నా తలను చేతులతో వంచి గాఢంగా పెదవులపై ముద్దుపెట్టుకుంది.


నెమ్మదిగా ''అతనున్నాడు. కుదరదు. రేపు ఉదయం జగదాంబ సెంటర్‌కు సరిగ్గా 11 గంటలకు వచ్చి ఉడిపి హోటల్ వద్ద వుండు.'' అంటూ మళ్లీ ఆ రూములోకి వెళ్ళిపోయింది.

ముంతాజ్ లేత ముఖంలో ప్రేమ సాగరమే దాగివుందనిపించింది నాకు. పచ్చని పసిమి ఛాయలో మెరిసిపోయే ముంతాజ్ రూపాన్ని కళ్ళలో నింపుకొని ఆ రాత్రంతా జాగారం చేశాను.

ముంతాజ్ అందానికి రెట్టింపు మెరుగులు దిద్దేది ఆమె కళ్ళే. విశాలమైన ఆ కళ్ళలో వింత ఆకర్షణశక్తి దాగివుంది. సూటిగా ఆమె కళ్ళలోకి చూసి వివశుడు కాని వాడు ఉండడేమో.

ఆమె కళ్ళలో ఆ మెరుపువుంది. అలాంటి కళ్ళు కోటికో జత వుంటాయేమో! అంత అద్భుతమైన కళ్ళు ముంతాజ్‌వి. ముంతాజ్ ఇచ్చిన తొలిముద్దుతో పులకరింత, శరీరమంతా ఏదోమైకం కమ్మినట్లుగా.





## సన్నాసి

''పక్కింటాయన ఎందుకూ పనికిరాని సన్నాసి టండి. పక్కింటావిడ చెప్పింది'' అని భర్తతో అంది సుజాత.

''నాపై నువ్వేమీ చెప్పలేదు కదా?'' అనుమానంగా అడిగాడు.

''నేనేం చెప్పకపోతే ఆవిడెలా చెప్తుందని మీ పిచ్చి గానీ'' నవ్వి నిజం చెప్పింది సుజాత.

## అదృష్టవంతులు

అది మొదటి రాత్రి కొత్త పెళ్లాన్ని పలకరిస్తూ ''నాతో కలిసి నీకు ఎన్నిసార్లు పెళ్లిచూపులు జరిగాయి'' అడిగాడు చంద్రం.

''సుమారు వంద'' సిగ్గుగా చెప్పింది. అది విని నిట్టూర్చాడు చంద్రం.

''ఎందుకండీ?'' అడిగింది.

''అంటే... ఆ తొంభయి తొమ్మిదిమంది అదృష్టవంతులన్నమాట'' వాపోయాడు చంద్రం.

## పక్కింటబ్బాయి

మన్మథరావు తన తొమ్మిదిమంది పిల్లల్ని సముదాయిస్తున్నాడు. ఆఖరివాడు మాత్రం ఎంత బుజ్జగించినా ఏడుపు ఆపట్లేదు.

మన్మథరావు అరిచాడు. ''ఎందుకు ఏడుపు ఆపి చావట్లేదురా నువ్వు?''

రెండో అమ్మాయి చిరాగ్గా చూసింది.

''ఎలా ఆపుతాడు డాడీ?! వాడు పక్కింటి కుర్రాడు'' చెప్పింది పాప.

-చందూవంశీ (ప్రొద్దుటూరు)

ఉదయం లేవగానే శేఖర్‌తో ''నేను ఈరోజు కాలేజీకి రావటంలేదు. నా అటెండెన్సు కూడా నీవె పలుకు'' అంటూ అతనికి మాట్లాడటానికి మరో అవకాశం ఇవ్వకుండా ఇంటికి పరుగెత్తాను.

ఇంట్లో చెల్లితో ముచ్చట్లు చెపుతూ, అమ్మతో గారాలుపోతూ మంచి బట్టలు వేసుకొని తయారయ్యాను.

అప్పుడు అమ్మముందు 'ఇండెంటు' పెట్టాను. ''అమ్మా! నేను కాలేజి చెస్ కాంపిటేషన్‌లో ఫస్టు వచ్చాను. ఫ్రెండ్సు అంతా పార్టీ అడిగారు. ఓ 50 రూపాయలు ఇవ్వవే'' అంటూ వెంటపడ్డాను.

చెల్లి శైలజ కళ్ళలో ఆశ్చర్యం. సరదాగా తనతో ఆడితేనే ఎన్నడూ గెలవని నేను కాలేజిలో గెలవటమా అని సందేహపడే దాని మొహం చూసి 'నువ్వూరుకోవె' అన్నట్లు కళ్ళతో సైగచేశాను.

''ఫస్టుకు మళ్ళీ పాకెట్‌మనీ అడగొద్దు'' అంటూ అమ్మ అలమారులో నుండి 50 రూపాయలు తీసిచ్చింది.

20 సంవత్సరాల క్రితం 50 ఎంత పెద్ద మొత్తమో మీకూ చెప్పక్కర్లేదుకదా!

జేబులో డబ్బుతో జగదాంబ సెంటర్‌కు అరగంట ముందుగా చేరాను. అనుకున్న టైంకు ముంతాజ్ వచ్చేసింది.

వెలుతురులో ముంతాజ్‌ను చూసి నా కళ్ళు మరింతగా విప్పారాయి.

ఆనాడు షాజహాన్ ముంతాజ్ కోసం తాజ్‌మహల్ కట్టించాడు. ఆ ముంతాజ్ అందానికి ఈ ముంతాజ్ ఏమాత్రం తీసిపోదు. ముఖ్యంగా ఆమె కళ్ళు.

ముంతాజ్ నన్ను ఎంతో ఆరాధనగా చూస్తూ ''చిన్నా'' అంది. ఆక్షణాన ముంతాజ్ నాకు పెట్టిన ముద్దు పేరది.

''ఉడిపి హోటల్లో భోంచేద్దాం'' అంది. ఇద్దరం హోటల్ ఫ్యామిలీ రూములో కూర్చుని జన్మ జన్మల పరిచయంవున్న వాళ్ళలా ఎంతో ఆప్యాయంగా ముచ్చటించుకుంటూ భోంచేశాం.

హోటల్ నుండి బయటికొచ్చాం. రోడ్డుపక్కగా రెండు మూరల మల్లెదండ కొని ముంతాజ్‌కిచ్చాను.

ముంతాజ్ కళ్ళు ఆనందంతో మెరిశాయి.

పక్కనున్న పాతాళభైరవి సినిమా ఆడే పాత టాకీసుకే ముంతాజ్ తీసుకెళ్ళింది.

పై క్లాసులో ఖాళీగా వుంది.

తోటరాముడు ప్రేయసికోసం పడే బాధ చూసి ముంతాజ్ కన్నీరు కార్చింది.

ముంతాజ్ మాటల్లో నేను గ్రహించింది ఆమె ప్రియుని పోలికలు నాలో వున్నాయని.

తాను కోరుకున్న వానితో తలనిండా పూలుపెట్టుకొని సినిమా చూడాలన్నది ముంతాజ్ తీరని కోరిక.

భర్తను పొందలేని ముంతాజ్ ఆ క్షణానికి నన్నే భర్తగా ఊహించుకుంది. ఆ ఊహను గుండెల్లో శాశ్వతంగా పదిలపరుచుకోవాలని నిర్ణయించుకుంది.

ముంతాజ్ నా తలను వళ్లోకి తీసుకొని నిమురుతూ ''చిన్నా! నమ్మి వచ్చిన ప్రేయసికోసం అందరూ తోటరాముడంత నిజాయితీగా ఎందుకుండరు?'' అంది నాకు మాత్రమే వినిపించీ వినిపించనంత నెమ్మదిగా.

''ముంతాజ్ నేనలాంటివాన్ని కాదు. నీకోసం ప్రాణం ఇస్తాను'' అన్నాను ఎంతో ఆవేశంగా.

''పిచ్చీ!'' అంటూ పేలవంగా నవ్వింది ముంతాజ్. ''రత్నంగా వున్ననాడు రాయివి కమ్మంటూ విసిరివెళ్ళాడు. ఈనాడు రాయిని రత్నం కమ్మంటే అవుతుందా?'' అంది.

ఆనాడు ఆమె భావం గ్రహించలేకపోయాను. ముంతాజ్ వడిలో తల పెట్టుకొని తృప్తిగా కళ్ళు మూసుకున్నాను.

నాకు మాత్రమే వినిపించేంత చిన్నగా ఐనా స్పష్టంగా ముంతాజ్ తనలో తాను అనుకోసాగింది. ''నీవి అవే నీలికళ్ళు, అదే గిరజాల జుట్టు. నీలేత పాలబుగ్గలు అతని బుగ్గలకన్నా నున్నగా వున్నాయి. అతనిలానే వయసుకు మించిన భారీ శరీరం. నీకన్నా అతని పెదవులు తమలపాకు నమిలితే ఎర్రబడ్డట్టు ఎప్పుడూ ఎర్రగా నిగనిగలాడుతూ వుండేవి.

చూడగానే ఆకర్షించే సమ్మోహన రూపం. అంతటి అందగాడు నన్ను ఆరాధనగా చూస్తూవుంటే ఎంతో గర్వంగా వుండేది.

ఊరుమ్మడి బావికాడ రోజూ తెల్లవారుజామున ఇంట్లోకి మంచినీరు తెచ్చేదాన్ని. ఇది పసిగట్టి నాకంటె ముందు బావివద్దకు చేరేవాడు.

''ముంతాజ్'' అంటూ మాటకలిపాడు. అవకాశం దొరికినపుడల్లా నన్ను ముట్టుకొని మురిసిపోయేవాడు. ఒకనాడు ఎవరూ లేని సమయంలో నన్ను దగ్గరకు తీసుకొని పెదవులపై గాఢంగా ముద్దుపెట్టాడు.


తొలిముద్దు నన్ను మైకంలో పడేసింది. అందులో నుండి తేరుకోకముందే ఇరువురం పట్నం చేరాం.

తెచ్చిన డబ్బు, నగలు దగ్గర పడ్డకొద్దీ అతని ప్రేమ మైకం కరిగిపోసాగింది.

ఒకరోజు ఉదయం లేచి చూస్తే అతను లేడు. చిన్న ఉత్తరం వుంది.

''ముంతాజ్! మీరు ముస్లింలు, నేను హిందువును. అందునా బ్రాహ్మణ్ణి. మనపెళ్లి శాస్త్రాలు వప్పుకోవు. నీవు మంచి అందగత్తెవు. నీ మతం అబ్బాయినే పెళ్లిచేసుకొని సుఖంగా వుండు'' అంటూ బ్రాహ్మణుడుగదా- దీవించి నా జీవితం నుండి తప్పుకున్నాడు.

అతని దృష్టిలో రంకుకు ఒప్పుకున్న శాస్త్రాలు



పెళ్లికి ఒప్పుకోలేదు- ఎంత విచిత్రం!

ఆనాటి నుండి తెగిన గాలిపటంలా గమ్యం లేకుండా తిరుగుతున్నాను.'' అంటూ ముంతాజ్ ముగించింది.

ముంతాజ్ తెలుగులో ఎంతో స్వచ్ఛతవుంది. హాలు నుండి బయటకు వచ్చిన మేము మరో థియేటర్‌లో ప్రవేశించాము. ఎలాగూ సాయంకాలం వరకు కాలం గడపాలి.

అందులో అప్పుడే రిలీజైన 'మరోచరిత్ర' సినిమా హౌస్‌ఫుల్ ఆడుతూంది. ప్రేమజీవులు తమ జీవితాలు ఆహుతి చేసి పైలోకాల్లో కలుసుకుందామని బాస చేసుకుంటారు.

నేను ముంతాజ్‌తో ''ముంతాజ్! మనం అవసరమైతే కమలహాసన్ సరితలా త్యాగం చేద్దాం'' అన్నాను పసితనపు ఆవేశంతో.

''చిన్నా!'' అంది ముంతాజ్. ''అది సినిమా. కమలహాసన్, సరిత జీవించే వున్నారు. ఇరువురూ వేరేవాళ్ళని పెళ్లిచేసుకున్నారు. ఇది జీవితం. సినిమా జీవితంగా మారదు.'' అంది ప్రేమగా నా బుగ్గలు నిమురుతూ.

ఆక్షణం ముంతాజ్‌లో ప్రేయసికన్నా పసివానికి జ్ఞానం నేర్పే గురువు కనిపించింది.

సినిమా నుండి బయటపడ్డాము.

''ముంతాజ్! నీవే ఎక్కడన్నా చోటు చూడు'' అన్నాను సిగ్గుపడుతూ.

ముంతాజ్ ఓ క్షణం ఆలోచించి ''నేనుండే స్థలం అంత మంచిదికాదు. ఐనా ఇప్పుడు అంతకన్నా గత్యంతరం లేదు'' అంటూ దారితీయగా నేను ఆమె వెనుక నడుస్తూ అనుసరించాను.

కొంతదూరం నడిచాము.

చీకటి కమ్ముకుంది.

ఇంతలో ''ఏమే పెద్ద పతివ్రతలా నాటకం ఆడేదానివి. ఈ కుర్రకుంక ఎవ్వడే. ఇద్దరినీ బొక్కలో తోస్తాపదండి'' అని కర్కషమైన గొంతు మా వెనుక వినపడింది.

అనుకోని పరిణామానికి భయపడి వెనుదిరిగి చూస్తే ఇద్దరు కానిస్టేబుళ్లు. అందులో ఒకతను ముస్లిం అని గ్రహించాను.

నా ప్రాణం పైనే పోయింది. నన్ను అరెస్టు చేస్తే? నాన్నగారికి తెలిస్తే? నా పరిస్థితి ఏమిటి? కొడుకు వేశ్యతో పట్టుపడ్డాడంటే తదుపరి తలెత్తుకు తిరగ్గలరా? ఇంట్లో, బంధువుల్లో ముఖమెట్లా చూపాలి?'' శరీరం భయంతో చల్లబడింది.

వణుకుతూ నిలబడ్డాను.

నావైపు ఒకసారి చూసిన ముంతాజ్ ముస్లిం కానిస్టేబుల్‌తో ''మామూ! ఓ బచ్చాహై. ఉస్‌కో చోడ్‌దో. మైతుమారే సాత్ ఆవుంగా'' అంది ప్రాధేయపడుతూ. పోలీసులు మౌనంగా వున్నారు.

''చిన్నా! వెళ్ళిపో'' అంది ముంతాజ్.

''బతికిపోయానురా'' అనుకుంటూ పరుగందుకున్నాను. తిన్నగా బ్యాచిలర్ క్వార్టర్ కొచ్చి రూములో పడ్డాను. అప్పటికే శేఖర్ గుర్రుపెడుతున్నాడు. శేఖర్‌ది మొద్దునిద్ర. అందునా పెందళాడే పండుకోవటం వాడికలవాటు.

అతనికి దూరంగా నా పక్క జరుపుకొని మేను వాల్చాను. జరిగింది తలుచుకుంటుంటే నిద్ర రాలేదు.

ఏ అర్ధరాత్రో కనుకుపట్టింది. అకస్మాత్తుగా శరీరం మీద ఏదో బరువు.

కళ్ళు తెరవగా నా ముఖాన్ని కప్పి వెంట్రుకలు. అనుకోని ఈ పరిణామానికి భయంతో కంపించిపోయాను.

భ్రాంతిని నుండి వీడి శరీరానికి మెత్తటి స్పర్శ మరింత దగ్గరవుతుండగా ''చిన్నా'' అంది ముంతాజ్.

''ముంతాజ్'' అన్నాను ఆశ్చర్యం ఆనందం రెండూ కలిసిన కంఠంతో.

''చిన్నా! నీ జాలి చూపులు నన్ను కదిలించాయి. వాళ్ళను వదిలించుకోగానే నిన్ను వెదుక్కుంటూ వచ్చాను. నీభయం పోగొట్టి నిన్ను అక్కున చేర్చుకుని బుజ్జగించాలనే కోర్కెను ఆపుకోలేకపోయాను'' అంటూ నాముఖం ముద్దులతో ముంచెత్తింది.

స్త్రీ సుఖమెరుగని నాకు తానె గురువై మరుపురాని అనుభవాన్ని మధురానుభూతిని అందించింది ముంతాజ్.

ఇద్దరం అలసట తీర్చుకుంటున్నాము.

కొన్ని క్షణాల మౌనం తర్వాత ''చిన్నా! నీ జ్ఞాపకంగా నాకేదైనా వస్తువు ఇవ్వవా?'' అంది ముంతాజ్.

''రేపేదైనా మంచి వస్తువు ఇస్తాలే'' అన్నాను.

ముంతాజ్ చిన్నగా నవ్వి ''రేపు అనేది చాలా దూరం. ఇప్పుడనేది వాస్తవం'' అంది వేదాంతిలా.

ముంతాజ్‌కిచ్చే వస్తువు నాదగ్గర ఏముంది అని ఆలోచిస్తుండగా ముంతాజ్‌ను చూడాలనే ఆత్రుతతో ఇంటి నుండి బయలుదేరబోతున్నప్పుడు నాతో ''చెల్లి పట్టా గొలుసులు వదులయ్యాయి. కంసాలితో సరిచేయించితే'' అన్న అమ్మ మాటలు గుర్తొచ్చాయి.

వెంటనే ప్యాంటు జేబు తడిమాను. అందులో చెల్లె వెండి పట్టాగొలుసులు భద్రంగా వున్నాయి. ఆనందంగా వాటిని ముంతాజ్‌కిచ్చాను.

''ఇంత విలువైనవి నాకెందుకూ?'' అంది ముంతాజ్.

''నామీద ఒట్టు. తీసుకో'' అన్నాను దర్పంగా.

నన్ను చూస్తూ వాటిని కొంగులో వ ు డే సు కుం ది ముంతాజ్.

## నెంబర్‌వన్ కల కలే!




'గులాం' ఫేమ్ రాణీముఖర్జీ తండ్రి రామ్‌ముఖర్జీ ప్రఖ్యాత నిర్మాత, దర్శకుడు. తండ్రి నిర్మించిన తొలిచిత్రంలో 'రాజాకీ ఆయేగీ బారాత్'లో ఆమె తొలిసారి నటించి, 'గులాం'తో సుస్థిరత్వాన్ని పొందింది.

'తాను పాజిటివ్ దృష్టితోనే నటిస్తానని' గులామ్ ఫేమస్ కావటం తన అదృష్టం' అని అంటుంది రాణీ. అమీర్‌ఖాన్ లాగా సిన్మాలో పాడాలనే ఉత్సాహం, శ్రద్ధలేదుట ఆమెకి. తన కన్నా సీనియర్ ఆర్టిస్ట్ కాజోల్‌తో తనని కంపేర్ చేయటం ఇష్టంలేదట. అమీర్‌ఖాన్ మంచి నటుడేకాకుండా మంచి వ్యక్తి కూడా కాబట్టే తనకిష్టమంట! ఒడిస్సీ నృత్యాన్ని నేర్చుకుంటున్న రాణీ 'బియారీఫుల్' అనే బెంగాలీ ఫిల్మ్‌లో కూడా నటించింది. ''నీవు నెంబర్‌వన్ హీరోయిన్ అయ్యావు అని కలవస్తే ఏం చేస్తావు?'' అన్న ప్రశ్నకు ''వెంటనే చెంపలు వాయించుకుని అదంతా కల అని సర్దిచెప్తా'' అంటుంది. టాప్ ఒడిస్సీ నాట్యగత్తె కావాలని రాణీముఖర్జీ కోరికట!

- ఎ. రాజ్యశ్రీ





## రష్యా చదువులు

రష్యాలో 8వేలకు మించిన వార్తాపత్రికలున్నాయి! 175మిలియన్ల కాపీలను అచ్చుటి పాఠకులు చదువుతున్నారు. 5,230 మేగజైన్లు, జర్నల్సు, పక్షపత్రికలను పాఠకులు విశేషంగా ఆదరిస్తున్నారు. ప్రతీ సంవత్సరం 3బిలియన్ల 2లక్షల కాపీలు వెలువడుతున్నాయి. అచ్చుటి జనాభాలో 75శాతం ప్రతిరోజూ పత్రికలను చదువుతారు. ఆ దేశంలోని 95శాతం కుటుంబాలు పుస్తకాలను, పత్రికలను క్రమం తప్పకుండా కొని చదువుతారు. వారందరికీ ఇళ్లల్లో లైబ్రరీలు వున్నాయి.

## కనకవర్షం నవల

షర్లీకోన్ రానే అనే 50సంవత్సరాల ఓ మగువ 'లేస్' అనే నవల వ్రాసింది. 600 పేజీల ఆ నవల వ్రాయడానికి ఆమెకు ఒక సంవత్సర కాలం పట్టింది. అందుకొరకు షిర్లీ వారంలో 6రోజులుపాటు ఉదయం 6గంటలనుంచి.సాయంత్రం 6గంటలవరకు రచనను కొనసాగించేది. చిత్తుప్రతిని చదివిన ఒక పబ్లిషర్ ఆ రచయిత్రికి 1కోటి 70లక్షల రూపాయలను అడ్వాన్స్‌గా ఇచ్చాడు! తొలిసారిగా వ్రాయబడిన ఏ నవలకు ప్రపంచంలో అంత పెద్ద మొత్తం అడ్వాన్స్‌గా లభించలేదు!

## ఫియట్ అంటే?

మనం అనేకసార్లు ఫియట్ కారును చూస్తూ వుంటాం. అయితే ఫియట్ అంటే ఏమిటి? అనే సందేహం మనకు వస్తూ వుంటుంది. ఫియట్ అంటే, 'ఫాబ్రికో ఇటాలియన్ ఆటోమోబైల్స్ టోరినో,' ఈ కంపెనీ పేరు.

-కొడిమెల

''చిన్నా! నాకో మాట ఇస్తావు?'' అంది ముంతాజ్.

''అడుగు'' అన్నాను ఎంతో ఉదారంగా.

''నీవింకా పసివాడివి. లోకం తెలియదు. వేశ్యల సావాసం చాలా ప్రమాదం. రోగాల పుట్టవైపోతావు. జాగ్రత్త... మానుకో.

నేను ప్రేమతో మోసగింపబడి జీవశ్ఛవంలా బతుకుతున్నాను. వృత్తిగా కాకుండా నాఆకలి తీర్చుకోవటానికే శరీరాన్ని అప్పుడప్పుడు మలినం చేసుకుంటున్నాను.

ఈనాటి నుండి నేను అదీ మానేస్తాను. నేను నీలో నా కలల రూపం చూసుకున్నాను. దానిమీద ప్రమాణం చేసి చెపుతున్నాను. అట్లాగే ఈ ముంతాజ్ మీద నీకేమాత్రం అభిమానం వున్నా నీ వివాహమయ్యే వరకు ఇంకో స్త్రీవంక చూడనని ప్రమాణం చేస్తావుకదూ?'' అంది ముంతాజ్ చేయిచాస్తూ.

''ముంతాజ్! నీవుండగా ఇంకో స్త్రీతో నాకేంపని? అట్లాగే ప్రమాణం చేస్తున్నా.'' అంటూ ఆమె చేతిలో చేయి వేశాను.

నాతలను గుండెల మీదకు జరుపుకొని కళ్ళు మూసుకుంది.

అంతులేని ఆనందంతో స్థిమితపడ్డ శరీరం వెంటనే నిద్రలోకి జారుకుంది.

ఉదయం 7 గంటలకు శేఖర్ లేపేవరకు నాకు మెలుకువ రాలేదు.

ఉలికిపడి లేచిన నాకు ముంతాజ్ ఆనవాలు ఏదీ కనిపించలేదు.

ఓ క్షణం అంతా భ్రమ అనిపించింది. కాదని తెలుసు. ఆ అనుభవం ఇచ్చిన సుఖాన్ని శరీరం ఇంకా నెమరేసుకుంటూ వుంది.

ఉదయం ఇంటికి వెళ్ళి తొందరగా తయారయ్యి కాలేజికని బయలుదేరాను.

ముంతాజ్ కోసం వీధులన్నీ గాలించాను. ముంతాజ్ మళ్లీ కనిపించలేదు.

అప్పుడు గ్రహించగలిగాను- ఆ రాత్రి ముంతాజ్ మాట్లాడిన మాటల్లో తుది వీడ్కోలు దాగివుందని.

కాలం వేగంగా పరిగెడుతూ, రోజులు సంవత్సరాలుగా మారాయి.

నేను కాలేజి ప్రొఫెసర్‌నయ్యాను. పెళ్లయింది. భార్యబిడ్డలతో విజయవాడలో వుంటున్నాను.

మా పాపకు నాలుగేళ్ళు.

బాబుకు సంవత్సరం వయస్సు.

ఉదయం ఇంటి ముందు వరండాలో పేపర్ చదువుతూ కూర్చున్నాను.

''బాబూ ఎవరూలేని అనాధను. రెండు రోజుల నుండి తిండి తినలేదు. ఓ రూపాయి సహాయం చేస్తారా?'' అని వినిపించింది.

ఆ కంఠం ఎక్కడో విన్నట్లుగా వుంది. గుర్తు చేసుకోడానికి ప్రయత్నిస్తూ... సడన్‌గా పేపర్‌లో నుండి దిగ్గున తల పైకెత్తి చూసాను.

ఎముకల గూడులా వున్న స్త్రీ.

కాని ఆకళ్ళు... ఆ కళ్ళు నేను ఎప్పటికీ మరచిపోలేను.

అవి ముంతాజ్ కళ్ళు.

నన్ను గుర్తుపట్టినట్లు ఆమె కళ్ళలో మెరుపు. పూర్వపు కాంతి వాటిలో మళ్లీ కనిపించి.

మరుక్షణంలో మామూలుగా మారిపోయాయి.

ఇంతలో నాకూతురు ''నాన్నారూ'' అంటూ వచ్చి వడిలో కూర్చుంది.

నాబిడ్డవైపు ఆప్యాయంగా చూసింది ముంతాజ్. ఆత్రంగా కొంగులో ముడివేసిన మూట తీసింది. చేతుల్లో లేని బలం తెచ్చుకొని మూట ముడి విప్పి అందులో నల్లబడివున్న వస్తువులను బయటికి తీసింది.

అవి నేనిచ్చిన వెండి పట్టాగొలుసులని గ్రహించటానికి నాకు ఎక్కువ సమయం పట్టలేదు. వాడకం లేక వెండి నల్లబడింది.

నాదగ్గరికి వచ్చి ముంతాజ్ నెమ్మదిగా ''చిన్నా'' అని పిలిచింది.

''ఈపట్టా గొలుసులు నీ గుర్తుగా... నా ప్రాణం కన్నా మిన్నగా దాచుకున్నాను. వీటిని పాపకు నా గుర్తుగా ఇవ్వు.'' అంటూ నా చేతిలో పెట్టి బయటికి అడుగులు వేసింది.

లేని బలం తెచ్చుకొని వడివడిగా అడుగులు వేస్తూ వెళ్ళే ఆ బక్కప్రాణిని ''ముంతాజ్ ఆగు'' అని ఆపలేకపోయాను.

ఆనాడు కాముకునిలా ఆమె శరీరాన్ని ఆక్రమించుకొని నా కోరిక తీర్చుకున్న నేను ఆ శరీరానికి పట్టెడన్నం పెట్టలేకపోయాను.

నన్ను మంచి మార్గాన పెట్టడానికి వృత్తిమానుకుంది.

కొన్ని ఘడియల బంధం కోసం, ఆ అనుబంధాన్ని పవిత్రంగా కాపాడటం కోసం తన జీవితాన్ని బలిగా ఇవ్వటానికి సిద్ధపడింది.

ఇరువయిలోనే కావాలని అరవయిని ఆహ్వానించింది. మట్టిలో కలవటానికి మరణానికి చేరువైంది.

ఆమె అకాల మృత్యువుకు కారణం నేనే'' ప్రొఫెసర్ గోపీనాధ్ చెప్పటం ఆగిపోయింది.

అంతటి మేధావి వెక్కిళ్లుపెట్టి ఏడవసాగాడు.

మా అందరి కళ్ళూ చెమర్చాయి.

★

